204) ఆహిరి

ప॥ ఎంత మహిమో నీది యెవ్వరి కలవిగాదు। చింతించితే దాసులకు జేపట్టుగుంచమవు॥

చ॥ వూరకే నిన్నెవరికి యుక్తుల సాధింపరాదు। సారెకు దర్కావాదాల సాధింపరాదు।
ఆరసి వెదకి ఉపాయముల సాధింపరాదు। భారములేనియట్టి భక్తిసాధ్యుడవు॥

చ॥ మిక్కుటపుసామర్థ్యాన మెరసి తెలియరాదు। దిక్కరించి నేర్పుల దెలియరాదు।
వెక్కసాన భూముల వెదకి తెలియరాదు। మొక్కి నీకు శరణంటే ముందర నిలుతువు॥

చ॥ చెలరేగి తపముల చేసినా నెఱుగరాదు। యిల నెన్ని చదివినా నెఱగరాదు।
నెలవై శ్రీవేంకటేశ నీదాసానుదాసుల। గొలిచితే జాలు గక్కున గృపవేతువు॥